శనివారం
7-12-2024
6 PM

www.siridaily.com
తెలుగు దినపత్రిక
సిరి
...People Voice

https://epaper.siridaily.com email: siridailynews@gmail.com, facebook.com/siridailynews, x.com/siridailynews

# చినుకు పడితే రోడ్డు చిత్తడే

**సంగారెడ్డి, డిసెంబర్ 7(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని మునిపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన వర్షము నీరు రోడ్డుపై ఆగుతున్న పట్టించుకోని ఆర్ అండ్బి అధికారులు గత పది సంవత్సరాల నుండి ఇదేవి ధంగా జరుగుతున్న ప్రభుత్వ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రహదారి పైన వెళుతున్న వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంది అని ప్రజలు చెబుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని రోడ్డుపైన నిలిచే నీటిని తొలగించి గుంత మయంగా మారిన రోడ్డును మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఆటో డ్రైవర్ల సమస్యలు
# పరిష్కరించాలి

- ఫ్రీ బస్సు వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి
- సిఐటియు నాయకులు డిమాండ్




**రామాయంపేట , డిసెంబర్ 7(సిరి న్యూస్):** ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామయంపేటలో డివిజన్ ఆటో డ్రైవర్ల తరపున మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూపాయలు 15000 ఇవ్వాలని అలాగే ఆటో మరియు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉబర్ రాసిందు ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేధించాలని అన్నారు. ఆటో లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్రపతి పదమే చెల్లించాలని ఆక్సిడెంట్ భీమాను రూపాయలు 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు.




## సంగారెడ్డి జిల్లాకు నవోదయ
## హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు
# విద్యాలయం

- ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య
- ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు




**సంగారెడ్డి, డిసెంబర్7 (సిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా ఏడు నవోదయ విద్యాలయాలను మంజూ రు చేసింది. ప్రధాని మోడీ నేతృత్వంలో శుక్రవారం సమావేశమై కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో 28 నవోదయ విద్యాల యాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందులో తెలంగాణ రాష్ట్రానికి ఏడు దక్కాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాకు నవోద విద్యాలయం దక్కడం పట్ల ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో సిద్దిపేట జిల్లా వర్గల్‌లో నవోదయ విద్యాలయం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా సంగారెడ్డి జిల్లాకు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యాలయంలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యధికంగా అవకా శం ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పాఠశాలలు పూర్తిస్థాయిలో పనిచేస్తే ఒక్కో దాంట్లో 560 మంది విద్యార్థులకు ప్రవేశాలు లభిస్తాయి. ఇందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం!

- కాలి బూడిదైన విలువైన వస్తువులు

**పాపన్న పేట , డిసెంబర్ 7(సిరి న్యూస్):** పాపన్న పేట మండలం నార్సింగి గ్రామంలో శుక్రవారం రాత్రి దాదాపు 11:15 నిమిషాలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల చిన్న కటికే అబేద్ ఇల్లుతో పాటు ఇంట్లోని వస్తువు లు,ఆస్తితో పాటు కోంత నగదు దగ్దం అయింది.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం నార్సింగి-బొడ్మట్ పల్లి ప్రధాన రహదారిపై గల చిన్న కటికే గృహం, వ్యాపార సముదా యాలు ఉన్నాయి.శుక్రవారం రాత్రి పాపన్నపేటలోని తన కుటుంబానికి చెందిన రజాక్ కూమారుని వివాహ విందులో పాల్గొనడానికి తన తల్లి, చెల్లెలు ఇంట్లో ఉంచి, తాను తన కుటుంబానికి చెందిన అందరూ వెళ్లారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు, వ్యాపార సముదా యాలలో ఉన్న వస్తువులు తాము వచ్చే సరికి పూర్తిగా కాలి బూడిద అయింది అని బాధితులు చిన్న కటికే అబేద్ తెలిపా రు.కోంత నగదు రూపా యలు, బంగారం, వెండి తో పాటు విద్యుత్ గృహోపకరణాలు, వస్తువులు, బట్టలు, సామాగ్రి అంతా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లుతో పాటు వస్తువులు దాదాపు 4 లక్షల రూపాయలు వరకు ఆస్తి నష్టం వాటిల్లింది అని బాధితుడు చిన్న కటికే అబేద్ తెలిపారు. ప్రభుత్వం స్పందించి విచారణ జరిపి తమకు నష్టపరిహారం అందించి అదూకొవాలని అబేద్ కోరారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు
# కేసీఆర్ కు ఆహ్వానం

**సిద్దిపేట, డిసెంబర్ 7(సిరి న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ ను ఆయన వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లిలో కలిసి సచి వాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకి రావా ల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ అధికారులు చైర్మెన్ వేణుగోపాల్, డైరెక్టర్ వెంకట్రావులు ఆర్డీవో చంద్రకళ,మర్కుక్ తహసీల్దార్ హారిఫాలతో కలిసి ఆహ్వానించారు.



